## మంత్రి కేటీఆర్‌ను కలిసిన అర్చక ఉద్యోగ జేఏసీ



మంత్రి కేటీఆర్‌తో అర్చకులు

పాలకుర్తి, అక్టోబర్ 6: మడికొండ ఐటీ హబ్‌లో క్యాంద్రంట్ టెక్నాలజీస్ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం పాలకుర్తి దేవస్థాన ప్రధాన అర్చకుడు, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మతో పాటు అర్చకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో అర్చక బృందం సభ్యులు పాల్గొన్నారు. వారి వెంట అర్చకులు అభిలాషశర్మ, సునీల్‌శర్మ ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలి



డీపీవో రంగాచారికి వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ వీరమ్మ

లింగాలఘనపురం, అక్టోబర్ 6 : మండలంలోని కళ్లెం పంచాయతీ కార్యదర్శి బూరెడ్డి వంశీధర్‌పై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ తిప్పారపు వీరమ్మ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టర్ శివలింగయ్య, డీపీవో రంగాచారి, కెనరా బ్యాంకు మేనేజర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీరమ్మ మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన నిధులను జనగామలోని కెనరా బ్యాంకులో జమ చేస్తామన్నారు. తన సంతకాన్ని ఫోర్జరీ చేసి రూ. 50 వేలు విడుదల చేసుకున్నారన్నారు. ఇంటి, నల్లా, ఇతర పన్నులను బ్యాంకులో జమ చేయకుండా వాడుకుంటున్నాడని ఆమె వివరించారు. జేపీఎస్ వంశీపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# గూండాయిజాన్ని ప్రోత్సహిస్తున్న ఝాన్సీరెడ్డి

- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- ప్రజలకు బీఆర్‌ఎస్ నాయకుల పిలుపు



దేవరుప్పులలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న తీగల దయాకర్, నాయకులు

దేవరుప్పుల, అక్టోబర్ 6: ప్రశాంతంగా ఉన్న పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా చెప్పుకుంటూ గ్రామాలకు వస్తున్న విదేశీ వనిత అనుమాండ్ల ఝాన్సీరెడ్డి గూండాయిజానికి తెరలేపుతూ విషసంస్కృతికి పాల్పడుతున్నారని బీఆర్‌ఎస్ మండల నాయకులు విమర్శించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి మాట్లాడారు. మండలంలోని రామరాజుపల్లి, నీర్మాలలో గురువారం పర్యటించిన ఝాన్సీరెడ్డి బీఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడులకు తెగబడిందన్నారు. మహిళలు రోకలిబండలు పట్టుకుతిరగాలని, కాంగ్రెస్ పాలన వస్తే సినిమా చూపిస్తామని రెచ్చగొట్టేలా మాట్లాడి ప్రశాంతతకు భంగం కలిగించారని వారు విమర్శించారు. గడపగడపకూ కాంగ్రెస్ పేర వివిధ మండలాల నుంచి వచ్చిన ఆ పార్టీ గుండాలు దండయాత్ర చేశారని దుయ్యబట్టారు. డాలర్లకు ఆశపడ్డ కాంగ్రెస్ శ్రేణులు ఝాన్సీరెడ్డి వెంట తిరుగుతూ బీఆర్‌ఎస్ కార్యకర్తలపై వ్యూహాత్మకంగా దాడులను పాల్పడుతున్నారని, ఇలాగే కొనసాగతే చూస్తూ ఊరుకునేది లేదని, తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి స్థాయిని మరిచి మంత్రి ఎర్రబెల్లిని వ్యక్తిగతంగా దూషిస్తూ ఝాన్సీరెడ్డి మెప్పు పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న మండలంలో ఎన్నడూ లేని విధంగా గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహిస్తూ రెచ్చగొడుతున్నారని, యువతను చెడుమార్గం వైపు మరల్చేలా చూస్తున్నారని తెలిపారు. మరోవైపు మంత్రి ఎర్రబెల్లితో ఏ విషయంలో సరితూగలేని ఝాన్సీరెడ్డి విదేశాల్లో సంపాదించిన డబ్బును పాలకుర్తి నియోజకవర్గంలో కుమ్మరించాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల అనంతరం ఆమె అమెరికా బాట పడుతుందని వారు ఎద్దేవా చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అభివృద్ధే కనిపిస్తుందని, దీనిని చూసి ఓర్వలేని ఝాన్సీరెడ్డి ప్రజలను రెచ్చగొట్టేలా ప్రకటనలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ధరావత్ రాంసింగ్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, నీర్మాల సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త జలేందర్‌రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేశ్, నీర్మాల గ్రామ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్, నాయకులు మేడ రాంచందర్, చంద్రమౌళి, బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు మధు ముదిరాజ్, తోటకూరి కిష్టయ్య, మేడ సోమనర్సయ్య, బాషిపాక సోమయ్య, దేవరుప్పుల ఉపసర్పంచ్ తోటకూరి దశరథ, రాజు, దుర్గరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలన



లబ్ధిదారులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ రవి

స్టేషన్ ఘన్‌పూర్, ఆక్టోబర్ 6: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను శుక్రవారం జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లిలో 30 డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించామని తెలిపారు. రెండు సార్లు ప్రత్యేక గ్రామ సభలను ఏ ర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. కొద్ది రోజుల్లోనే లబ్ధిదారులకు ఇండ్లను అందిస్తామని ఆయన పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవింద్ ఆ నందం, ఉప సర్పంచ్ ముక్కెర మహేందర్, లింగస్వామి పాల్గొన్నారు.

## ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 6 : వచ్చే అసెంబ్లీ ఎన్నికలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించారు. ఈ మేరకు 18 విభాగాలకు ఒక నోడల్ అధికారిని నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధుల నిర్వహణపై వివరించారు. నోడల్ అధికారుల వివరాలివే..

| | విభాగం | నోడల్ అధికారి | హోదా | సెల్ నంబర్ |
|---|---|---|---|---|
| 1 | మ్యాన్ పవర్ | కే రాము | డీఈవో | 7995087623 |
| 2 | ట్రెయినింగ్ మేనేజ్‌మెంట్ | కే అనిల్‌కుమార్ | జడ్పీ సీఈవో | 9440546101 |
| 3 | మెటీరియల్ మేనేజ్‌మెంట్ | ఎన్ కోర్నేలియస్ | ఎస్సీడీడీ | 9908557606 |
| 4 | ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ | ఎస్ శ్రీనివాసరావు | రవాణా శాఖ అధికారి | 8008369324 |
| 5 | కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ అండ్ ఐటీ | బీ విక్రమ్ | ఈడీ, ఎస్సీ కార్పొరేషన్ | 9704351229 |
| | | రాంప్రసాద్ | డీఐవో, ఎన్ఐసీ | 7032820180 |
| | | దుర్గారావు | ఈడీఎం | 7995016040 |
| 6 | స్వీప్ | వీ వినోద్ కుమార్ | డీఏవో | 7288894778 |
| 7 | లా అండ్ ఆర్డర్, వీఎం అండ్ సెక్యూరిటీ ప్లాన్ | కే దేవేందర్‌రెడ్డి | ఏసీపీ | 8712685201 |
| 8 | ఈవీఎం మేనేజ్‌మెంట్ | వీ సుహాసిని | అడిషనల్ కలెక్టర్ | 9618227298 |
| 9 | మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ | వీ సుహాసిని | అడిషనల్ కలెక్టర్ | 9618227298 |
| 10 | ఎక్స్‌పెండీచర్ మానిటరింగ్ | వై రాజేందర్‌రెడ్డి | కోఆపరేటివ్ ఆఫీసర్ | 9100115739 |
| 11 | బ్యాలెట్ పేపర్స్ | కే అనిల్ కుమార్ | జడ్పీ సీఈవో | 9440546101 |
| 12 | పోస్టల్ బ్యాలెట్ అండ్ ఈటీపీబీఎస్ | ఎస్ ఎల్ మనోహర్ | పశువైద్యశాఖ అధికారి | 9550670986 |
| 13 | మీడియా/ ఎంసీ ఎంసీ | పీ రాజేంద్ర ప్రసాద్ | డీపీఆర్వో | 9154170887 |
| 14 | కమ్యూనికేషన్ ప్లాన్ | కే రాము | డీఈవో | 7995087623 |
| 15 | ఎలక్టోరల్ రోల్స్ | వీ సుహాసిని | అదనపు కలెక్టర్ | 9618227298 |
| 16 | ఫిర్యాదులు, ఓటరు హెల్ప్ లైన్ | బీ నాగులు | మత్స్యశాఖ అధికారి | 9063739554 |
| | | రాంప్రసాద్ | డీఐవో, ఎన్ఐసీ | 7032820180 |
| | | దుర్గా రావు | ఈడీఎం | 7995016040 |
| 17 | అబ్జర్వర్స్ | ఆర్ చంద్రశేఖర్ | పీఆర్ ఈఈ | 8919154966 |
| 18 | వెల్ఫేర్ ఆఫీసర్ | వసంత | జడ్పీ డిప్యూటీ సీఈవో | 9010124620 |

## రైల్వే కూలీకి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

**జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌తోపాటు ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుకు ఎంపిక**



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మూటలు మోస్తున్న అనిల్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 6 : జిల్లా కేంద్రంలోని కుర్మవాడ ఏరియాకు చెందిన అనే రైల్వే కూలీ నోముల అనిల్ ఏక కాలంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంతో పాటు ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లా కేంద్రంలోని కుర్మవాడకు చెందిన నోముల యాదమ్మ–దివంగత అంజయ్య దంపతులకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు అనిల్ ఉన్నారు. కుటుంబ పోషణ నిమిత్తం అనిల్ తండ్రి అంజయ్య సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మూటలు మోసే కూలీగా పనిచేసేవాడు. 2012లో డిగ్రీ ఫస్టియర్ బీకామ్ కంప్యూటర్స్ చదువుతున్న అనిల్ తన తండ్రి అంజయ్య అనారోగ్యం పాలుకావడంతో తండ్రికి బదులుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కూలీగా పనిలో చేరాడు. మూడేళ్ల క్రితం కరోనాతో అంజయ్య మృతి చెందాడు. గత పదకొండు ఏళ్లుగా ఓ వైపు రైల్వే కూలీగా అనిల్ పనిచేస్తూనే, వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో జనగామ మండలంలోని పెంబర్తి వీబీఐటీ కళాశాలలో కానిస్టేబుల్ నియామకాల కోసం నిరుద్యోగ యువకులకు ఉచితంగా ఇచ్చిన శిక్షణకు హాజరయ్యాడు. అప్పటి నుంచి చదువుపై మరింత ఆసక్తి కలగడంతో కష్టపడి పోటీ పరీక్షలు రాశాడు. దీంతో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు అనిల్ 'నమస్తే తెలంగాణ'కు వివరించాడు.

## 8న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

బచ్చన్నపేట, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఈ నెల 8న ఉదయం 10 గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వివేకానంద సేవా సమితి ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డాక్టర్ అంజిరెడ్డి ఆద్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నందున మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RENT



★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212. NTW-321567

PLOT FOR SALE



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్. NT-317956

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516. NT-318390

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565